సంపుటి: 1 | సంచిక: 217 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in మంగళవారం, 07 మార్చి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# గురుకుల విద్యకు ఏటా రూ.6 వేల కోట్ల నిధులు

## ప్రపంచంతో పోటీపడేలా గురుకులాల్లో శిక్షణ: మంత్రి కేటీఆర్



**ఏటా ప్రతి విద్యార్థిపై రూ.1.20 లక్షల ఖర్చు**

**సిరిసిల్ల పట్టణంలో రూ.1.10 కోట్లతో నిర్మించిన షాదీఖానా భవనాన్ని ప్రారంభించిన మంత్రి**

రాజన్నసిరిసిల్ల ,మార్చి6(యదార్థవాది) కులమతాలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల పిల్లలకు గురుకులాల ద్వారా మంచి శిక్షణ అందిస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రపంచంతో పోటీపడేలా పౌరులుగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని కేటీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు వెయ్యికిపైగా గురుకులాలను ఏర్పాటు చేసి ప్రతి ఏటా గురుకుల విద్యపైన 6వేలకోట్లకుపైగా నిధులను వెచ్చిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మైనార్టీ విద్యార్థుల కోసం 204 గురుకుల ను ఏర్పాటు చేశామని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థిపై ఏటా రూ.1.20 లక్షల ఖర్చు చేస్తున్నామన్నారు. సిరిసిల్ల పట్టణంలో మైనారిటీ సంక్షేమ శాఖ, సిరిసిల్ల ఎమ్మెల్యే నిధులు రూ.1.10 కోట్లతో నూతనంగా నిర్మించిన ముస్లిం షాదీఖానా భవనాన్ని కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటయ్యాక మిగతా 2లో..





# పోలవరం తవ్వకాలపై ఏపీ హైకోర్టు స్టే

## ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయన్న పిటిషన్‌పై విచారణ

అమరావతి,మార్చి6(యదార్థవాది) పోలవరం కాలువ తవ్వకాలపై ఏపీ హైకోర్టు సోమవారం స్టే విధించింది. పోలవరం కాలువలో అక్రమ మైనింగ్ జరుగుతుందని పిల్లి సురేంద్ర బాబు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ నిర్వహించింది. పోలవరం కాలువ తవ్వకాలతో సుమారు రూ. 850 కోట్ల విలువ చేసే గ్రావెల్ అక్రమంగా తరలించినట్లు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలతోనే అక్రమ మైనింగ్ జరుగుతోందని పిటిషనర్ ఆరోపించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పోలవరం కాలువ అక్రమ తవ్వకాలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలవరం కాలువ తవ్వకాలపై స్టే విధించింది. ఈ విషయమై కౌంటర్ దాఖలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు హైకోర్టు ఆదేశించింది. విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.


2లో..

## నవీన్ హత్యకేసులో నిహారిక అరెస్ట్

నిందితుల జాబితాలో హరిహరకృష్ణ స్నేహితురాలు



## కొంగరఖాలాన్‌లోనే ఫ్యాక్స్‌ఖాన్ పార్క్

2లో..



## తీహార్ జైలుకు మనీష్ సిసోడియా

మార్చి 20 వరకు జుడిషియల్ రిమాండ్

న్యూఢల్లీ మార్చి6(యదార్థవాది) ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో అరెస్టయిన ఆప్ నాయకుడు, ఢల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు మార్చి 2024 va-raku9 వరకు జుడిషియల్ రిమాండ్ విధిస్తూ ప్రత్యేక కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. ఏడు రోజుల సిబిఐ కస్టడీ ముగియడంతో మిగతా 2లో..


2లో..

## కోమటిరెడ్డి గుండాయిజం ఇక చెల్లదు

బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్

## త్రిపుర సిఎంగా మరోమారు సాహా

- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- 8న ప్రమానం చేయనున్న మాణిక్


2లో..

# రాప్తాడులో తీవ్ర ఉద్రిక్తత

## సవాళ్లు ప్రతి సవాళ్లతో ఘర్షణ వాతావరణం



అనంతపురం,మార్చి6(యదార్థవాది) అనంతపురం క్లాక్ టవర్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడిరది. టిడిపి, వైసిపి మద్దతుదారుల సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఘర్షణ తీవ్రరూపం దాల్చింది. గత రెండు రోజులుగా రాప్తాడు అభివృద్ధిపై సోషల్ మీడి యాలో మాటల యుద్ధం నడుస్తోంది. గుంటూరు, కృష్ణా జిల్లాలకు చెందిన టిడిపి, వైసిపి మద్దతుదారులు సోషల్ మీడియా వేదిక గా సవాళ్లు చేసుకున్నారు. దమ్ముంటే రాప్తాడుకి వచ్చి మాట్లాడాలని మిగతా 2లో..

## రేవంత్ కు అదనపు భద్రత

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు



హైదరాబాద్ మార్చి 6(యదార్థవాది) పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాదయాత్రకు అదనపు భద్రత కల్పించాలని హైకోర్ట్ ఆదేశించింది. తన యాత్ర సందర్భంగా అదనపు సెక్యూరిటీ కల్పించాలని రేవంత్ రెడ్డి కోర్టును కోరారు. అయితే రేవంత్ యాత్ర చుట్టు మిగతా 2లో..

## యెడ్యూరప్పకు తప్పిన ప్రమాదం

- హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య
- అత్యవసరంగా ల్యాండింగ్ చేసిన పైలెట్


2లో..



**నర్సింహులపేట, మార్చి 06 (యదార్థవాది):** నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, శ్రీ గోపయ్య స్వామి 13వ కళ్యాణ మహోత్సవం సోమవారం రాత్రి 9 గంటలకు అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచే హెూమాలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు బ్రహ్మహర్షి మహేష్ శర్మ, అన్వేష్, ఉదయ్, మణికుమార్, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణం మహోత్సవం జరిగింది, హెూమాలు కార్యక్రమాలు నిర్వహించారు.దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొత్త ఉపేదర్ రెడ్డి,కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.విగ్రహ ప్రతిష్ఠ దాతలు సమ్మెట సమ్మయ్య రామతారా .స్వామి వారికి వివిధ గ్రామానికి వచ్చిన భక్తులు కళ్యాణ పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం ఈ కళ్యాణానికి భక్తులకు స్వామి వారి తాళి బొట్టును భక్తులకుచూపించి కళ్యాణం జరిపించారు. అనంతరం ఈ కళ్యాణకు వచ్చిన భక్తులకు అన్నదాత డాక్టర్ వీరారెడ్డి దంపతులు,ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు బండ భిక్షం రెడ్డి,కొత్త రవీందర్ రెడ్డి,ఇట్టి వీరా రెడ్డి బ్రదర్స్,ఎనగండ్ల లక్మా రెడ్డి, మంచి నీళ్ళ మల్లారెడ్డి, బొల్లం మోహన్ రావు, ఎనగండ్ల సోమి రెడ్డి,కొండ్రెడ్డి కరుణాకర్, సమ్మెట అశోక్ తదితరులు ఉన్నారు.

## డాక్టర్ చరిష్మా కు అభినందనలు



**ఇల్లందు, మార్చి 6 (యదార్థవాది):** జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని పుర్కరించుకొని ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల నందు జిడియంఓ గా సేవలందిస్తున్న దంత వైద్య నిపుణురాలు డాక్టర్ సాయి చరిష్మా.ను ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శిరీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.వైద్య శాలలో డాక్టర్ చరిష్మా రోగులకు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా అయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ విజయ, హెడ్ నర్స్ జగదాంబ, సూపర్వైజర్ జగదీష్ పాల్గొన్నారు.

## దుద్దెడలో మహిళా దినోత్సవ వేడుకలు



**కొండపాక, మార్చి 6 (యదార్థవాది)** ఐ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, నాబార్డ్ వారి సహకారంతో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండపాక మండల ఎంపీపీ ర్యాగలా సుగుణ, గ్రామ సర్పంచ్ మహాదేవ గౌడ్, ఎంపిటిసి బాలరాజు, నాబార్డ్ సెసిల్ తిమోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుగుణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మహాదేవ్ మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత లేని సమాజం నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఎంపీటీసీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే సమాజం బాగుపడుతుందని తెలిపారు. మగ్గం వర్క్ లో 15 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నాబార్డ్ డీడీఎం సెసిల్ తిమోతి, ఎంపీపీ, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కె.రాజలింగం చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

## మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి బాల్కొండ పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం



**నిజామాబాద్ ప్రత్యేక ప్రతినిధి (యదార్థవాది) మార్చి 06:** ప్రభుత్వ దార్శనిక పాలన, ఇతోధిక తోడ్పాటుతో తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలోనే అగ్రగామిగా మారిందని రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రం లో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి హెూం మంత్రి మహమూద్ అలీ సోమవారం ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర డీ జీ పీ అంజనీ కుమార్ జోనల్ ఐ. జీ చంద్రశేఖర్ రెడ్డి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు. మంత్రులకు పోలీసులు గౌరవ వందనం సమర్పించగా స్థానికులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెూంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు దేశం లోనే నెంబర్ వన్ గా నిలవటం ఎంతో గర్వకారణం అన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత పోలీసుల పనితీరులో గణనీయమైన మార్పులు వచ్చాయని పోలీసు శాఖ పనితీరు ఎంతగానో మెరుగుపడిందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కొనసాగిన నక్సలిజం రైతు ఆత్మహత్యలు కనుమరుగై నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని ఈ వినూత్న మార్పును చూసి దేశమంతా ఆశ్చర్యపోతోందని పేర్కొన్నారు. శాంతి భద్రతలతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవసరమైన అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నారని అన్నారు. జిల్లాల పునర్విభజన చేపట్టి ప్రజలకు పోలీసింగ్ ను మరింత చేరువ చేశారని చెప్పారు. పోలీస్ స్టేషన్ లకు కార్పొరేట్ హంగులు సమకూరుస్తూ వాటి నిర్వహణ కోసం దేశంలోని మరే ఇతర రాష్ట్రాల్లో లేనివిధంగా తెలంగాణలో ప్రతీ నెల అర్బన్ ఏరియా లో 75 వేల రూపాయలు రూరల్ ఠాణాకు 50 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నిధులు సమకూరుస్తోందని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటుతో పోలీసు శాఖ పనితీరులో గణనీయమైన మార్పు వచ్చిందని మతఘర్షణలు అల్లర్లు నేరాలను నియంత్రిస్తూ ప్రజలకు భద్రతా కల్పించడంలో తెలంగాణ పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలో పోలీస్ శాఖకు బడ్జెట్లో కేవలం 5384 కోట్ల రూపాయల నిధులు కేటాయించగా ప్రస్తుతం కేవలం తెలంగాణ ప్రాంతానికే తమ ప్రభుత్వం 9598 కోట్ల రూపాయలను కేటాయించిందని గుర్తు చేశారు. ఇతర ఏ రాష్ట్రాల్లో లేని విధంగా తెలంగాణాలో మహిళల భద్రతకు భరోసాను అందిస్తూ ప్రత్యేకంగా 333 షీ-టీమ్ లు పని చేస్తున్నాయని అర్ధరాత్రి సైతం మహిళలు ధైర్యంగా తిరగగలుగుతున్నారని అన్నారు. పోలీస్ నియామకాల్లోనూ మహిళలకు ప్రాధాన్యతనిస్తూ 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నది తెలంగాణ రాష్ట్రంలో మాత్రమేనని పేర్కొన్నారు. పెట్రోలింగ్ పోలీస్ విభాగానికి 700 కోట్ల రూపాయలను ప్రభుత్వం సమకూర్చిందని ఎక్కడైనా ప్రమాద సమాచారం అందిన వెంటనే ఐదారు నిమిషాల వ్యవధిలో పెట్రోలింగ్ పోలీసుకు సంఘటనా స్థలానికి చేరుకుంటున్నారని, ప్రయోగాత్మకంగా కూడా ఇది నిరూపితమయ్యిందని హెూంమంత్రి స్పష్టం చేశారు. అన్ని రకాల నేరాలను నియంత్రించడమే ధ్యేయంగా పెద్ద ఎత్తున రూ. 585 కోట్లతో పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలీస్ శాఖ పరంగానే కాకుండా అన్ని వర్గాల సంక్షేమం అన్ని రంగాల అభివృద్ధి లో తెలంగాణ యావత్ దేశానికే మార్గదర్శకంగా మారిందన్నారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందిస్తూ కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా జల వనరులను ఒడిసిపట్టి రైతులను లక్షాధికారులు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు వ్యవస్థను ప్రభుత్వం పటిష్టపర్చడం వల్ల తెలంగాణ రాష్ట్రం శాంతి భద్రతలకు నిలయంగా మారిందన్నారు. పోలీసులకు ప్రజలకు మధ్య స్నేహపూరిత వాతావరణం నెలకొనాలన్నదే ప్రభుత్వ అభిమతమని పేర్కొన్నారు. శాంతి భద్రతలు సజావుగా ఉన్నప్పుడే పెట్టుబడులు పెట్టేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకు వస్తాయని ఈ దిశగా ప్రభుత్వం పోలీసు శాఖలో సమూల మార్పులు తెచ్చేందుకు విశేషంగా కృషి చేసిందన్నారు. ఫలితంగా ప్రజలకు వారి ఆస్తులకు పూర్తి రక్షణ ఉన్నదనే భరోసా కల్పించడంలో కృతకృత్యులయ్యామని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ మేధోమధనం జరిపిన మీదట తీకునున్న సాహసోపేత నిర్ణయాలతో పోలీస్ వ్యవస్థ పనితీరు ఎంతగానో మెరుగుపడిందని పోలీసులపై సమాజం లో గౌరవభావం పెరిగిందన్నారు.గతంలో పోలిస్టేషన్ లకు కనీసం స్టేషనరీ కి కూడా నిధులు అందుబాటులో ఉండేవి కావని కాలం చెల్లిన వాహనాలలో పోలీసులు వెళ్లాల్సి వచ్చేదని చివరకు వాహనాలకు ఇంధనం సమకూర్చుకునేందుకు కూడా ఇబ్బందులు పడేవారని అన్నారు. ప్రజల కోసం పనిచేసే పోలీసు వ్యవస్థకు ఈ దైన్య స్థితిని దూరం చేస్తూ అధునాతన సదుపాయాలు సరిపడా నిధులను సమకూరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ఫలితంగా పోలీసు శాఖ పనితీరు దేశంలోనే నెంబర్ వన్ గా ఉందన్నారు.శాంతి భద్రతలు గొప్పగా ఉండడం వల్లే నేడు రాష్ట్రం లో ఫాక్స్ కన్ ద్వారా లక్ష ఉద్యోగాల కల్పన ఒప్పందం జరిగిందని మంత్రి ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటు తథ్యమని భావించిన సీ.ఎం కేసీఆర్ ఉద్యమ సమయంలోనే పరిశ్రమలు ఐ.టీ రంగాల ద్వారా పెట్టుబడులను సమకూర్చుకునేందుకు శాంతి భద్రతలకు ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారని అన్నారు. అందుకు అనుగుణంగానే స్వరాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేశారని పేర్కొన్నారు. నిజానికి తెలంగాణ ఉద్యమ సమయం లో తాము ఎన్నోసార్లు ముందస్తు అరెస్టులు చేయబడి పోలీస్ స్టేషన్ లలో గడిపాల్సి వచ్చిందని ప్రజాస్వామ్య గొప్పతనంతో నేడు మంత్రి హెూదాలో పోలీస్ స్టేషన్లను ప్రారంభించుకోవడం ఎంతో గొప్ప అనుభూతికి లోను చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించడం వల్లే నేడు ఈ ఔన్నత్యం దక్కిందన్నారు. రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ ఇదివరకు జిల్లాలో తాను 2005 నుండి 2007 వరకు డిఐజి గా విధులు నిర్వర్తించిన సమయంలో శాంతి భద్రతల పరంగా అనేక సవాళ్లు నెలకొని ఉండేవని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం నక్సల్స్ కదలికలు అంతరించిపోయి దారి పొడుగునా పచ్చని పంట పొలాలతో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందన్నారు. ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ దిశగా దేశంలోనే ఎక్కడా లేని రీతిలో రాష్ట్రంలో 18 వేల పోలీసు ఉద్యోగాలను భర్తీ చేస్తోందని మరో మూడు నాలుగు నెలల్లో అన్ని విభాగాల్లో నూతన సిబ్బంది సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. సాధారణ పౌరులు కూడా పోలీసులేనని తమ చుట్టూ జరిగే అవాంఛనీయ నేర సంఘటనలను నిలువరించేందుకు కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ అధునాతన హంగులతో పోలీస్ స్టేషన్లను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారని అన్నారు. దీనివల్ల పోలీసులకు సౌకర్యాలు మెరుగుపడి వారు మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలందించగల్గుతున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదులు చేసేందుకు వచ్చే వారికి కూడా ఎంతో వెసులుబాటు లభిస్తోందని వారి పట్ల గౌరవభావం పెరిగిందన్నారు. గత ఇరవై సంవత్సరాల క్రితం నాటితో పోలిస్తే నక్సలిజం వంటి సమస్యలు సద్దుమణిగి శాంతి భద్రతలు ఎంతగానో మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అత్యంత వేగంగా అభివృద్ధిని సంతరించుకుంటోందని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం రవాణా వ్యవస్థ ఏర్పాటయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ కే.ఆర్.నాగరాజు అడిషనల్ సీ.పీ గిరిరాజు డీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణకు ఎల్లవేళలా సిద్ధం

### వారి సంరక్షణ మా ప్రథమ ప్రాధాన్యత: రాచకొండ కమిషనర్ డి ఎస్ చౌహాన్

**అంబర్ పేట్, మార్చి 6 (యదార్థవాది)** అంబర్ పేటలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న సివిల్, ఏఆర్, షీ టీమ్స్, ట్రాఫిక్ వివిధ విభాగాల మహిళా సిబ్బందికి వక్తృత్వం, పాటల పోటీలు, పలు రకాల ఉత్సాహకర కార్యక్రమాలు నిర్వహించి ప్రశంసా పత్రాలను,బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ డిఎస్‌చౌహాన్ ముఖ్యఅతిథిగా పాల్గొనిమాట్లాడుతూ మహిళల ఔన్నత్యాన్ని పేర్కొంటూ, తల్లిగా, సోదరిగా, భార్యగా, స్నేహితురాలిగా గొప్ప పాత్ర పోషిస్తూ మహిళలు సమాజాన్ని నడిపిస్తున్నారని ప్రశంసించారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతూ గొప్ప విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. స్త్రీల పట్ల ప్రతీ ఒక్కరూ గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని సూచించారు. రాచకొండ పరిధిలో మహిళా సంరక్షణ కోసం ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని, అన్ని పోలీసు స్టేషన్లలో మహిళా బాధితులు ధైర్యంగా ఫిర్యాదులు అందించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మహిళలను ఇబ్బందులు పెట్టే వారిని, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. షి టీమ్స్ బృందాలు ఇరవై నాలుగు గంటలూఅందుబాటులో ఉంటూ మహిళా రక్షణ విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.సామాజిక మాధ్యమాల్లోఅపరిచితులనుండిజాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి వేధింపులు ఎదురైనా తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాజంలో ఎదురయ్యేవివిధరకాల సమస్యలను మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని, మహిళలకు రాచకొండ కమిషనరేట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి మల్కాజ్ గిరి జానకి, డిసిపి రోడ్ సేఫ్టీ బాల, డిసిపిఎల్.బి నగర్ సాయి, డీసీపీ అడ్మిన్ ఇందిరా దేవి, అదనపు డీసీపీ అడ్మిన్ నర్మద, అదనపు డీసీపీ షమీర్, అదనపుడీసీపీలక్ష్మినారాయణ,ఏసీపీలు,ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

...ఆదేశాల మేరకు తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీలు వి.కాటమరాజు మరియు కె.విజయ్ శేఖర్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సి. భాస్కర్ రెడ్డి మరియు వి.భాస్కర్, ఎస్సైలు మరియు సిబ్బంది ఆదివారం తిరుపతి పట్టణం నందు మోటార్ వాహనాల చట్టం ఉల్లగించిన వారి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 31 మంది ట్రిపుల్ రైడింగ్, 09 మంది మైనర్లు, 12 మంది నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపిన వాళ్ళు మొత్తం 52 మందిని గుర్తించడమైనది. తదుపరి అన్నీ వాహనాలను తిరుపతి ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు తరలించి మోటార్ వాహనాల చట్టం ప్రకారం వారికి జరిమానా విధించడం జరిగింది. మైనర్ల తల్లితండ్రులను తిరుపతి ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నందు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు మైనర్ లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత వహించాలని అలాగే మోటార్ సైకల్ వాహన దారులు మోటార్ వాహనాల చట్టం అనుసరించి తిరుపతి ట్రాఫిక్ పోలీసులకి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కాలనీల సమస్యలు పరిష్కరిస్తా

### హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం.



**హయత్ నగర్, మార్చ్ 06 (యదార్థవాది)** డివిజన్ లోని వెంకటేశ్వర కాలనీ వాసుల అభ్యర్థన మేతకు సమస్యలను అడిగి తెలుసుకున్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి. కాలనీ వాసుల పలు సమస్యల పట్ల వెంటనే స్పందించిన నవజీవన్ రెడ్డి. ఈ సందర్భంగా కళ్లెం మాట్లాడుతూ కాలనీ లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్డు సదుపాయం కాలనీలో ఫేస్ కరెంట్ లేకపోవడం తరచూ లో ఓల్టేజ్ సమస్య ఉత్పన్నం కావడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం ఉన్న కరెంట్ పోల్స్ చెడిపోయి ఉండడంతో నూతన విధుత్ స్తాంబాలు వెంటనే ఏర్పాటు చేయాలని విధుత్ శాఖ అధికారులని విజ్ఞప్తి చేశారు. కాలనీ వాసులకు భవిష్యత్తులో ఎలాంటి విధుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సామా వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు ఆళ్ల శేషు కుమార్ ప్రధాన కార్యదర్శి రాజోజు బ్రహ్మచారి సహాయ కార్యదర్శి ఆనందాచారి వెంకట రెడ్డి కాలనీ వాసులు తదీతరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణను చూసి ఓర్వలేక పోతున్నారు

### కడుపుమంట తో మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు



**కోరుకొండ, మార్చి 6 (యదార్థవాది):** మార్చారు నిజానికి మాపై ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల పక్షాన బలంగా నిలబడతాం అని "బత్తుల" దంపతులు అన్నారు. కోటి' గ్రామంలో పోటెత్తిన జనసైన్యం. రాజానగరం నియోజకవర్గంలో ఈసారి ఖచ్చితంగా గెలుపు జనసేన పార్టీదే అని పవన్ కళ్యాణ్ గారి ఆశయం కోసం అంకితభావంతో సమిష్టిగా పనిచేద్దాం తెలుపుతూ వైసీపీ ది వికృతం, విధ్వంసం.. మన జనసేన పార్టీది వికాసం, సుభిక్షం.. పాలన చేతకాకే వైసిపి వారు రాక్షస చేష్టలకు దిగుతున్నారు అని మాకు అండగా నిలబడిన రాజానగరం నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడడం మా కర్తవ్యం గనుక మహాపాదయాత్ర"కు బ్రహ్మరథం పట్టిన కోటి గ్రామ ప్రజలు కు ధన్యవాదాలు తెలిపారు. కోటి గ్రామ వీధుల్లో అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ,పెద్దఎత్తున బాణసంచా పేల్చుతూ, తీన్మార్ డప్పులతో, పెద్దఎత్తున మహిళలు హారతులు పడుతూ "బత్తుల" దంపతులకు ఘన స్వాగతం పలికారు 88 రోజులు పూర్తి చేసుకున్న "జనం కోసం జనసేన" "మహాపాదయాత్ర" 'ఆడపడుచులకు బొట్టు పెట్టే కార్యక్రమం'.. కోరుకొండ మండలం, కోటి గ్రామంలో జనహృదయనేత బత్తుల బలరామకృష్ణ గారు, శ్రీమతి వెంకటలక్ష్మి గార్ల దంపతుల ఆధ్వర్యంలో, జనశ్రేణుల నేతృత్వంలో, గ్రామప్రజల ఆదరాభిమానాలతో పాదయాత్ర అత్యంత అద్భుతంగా జరిగింది,కోటి గ్రామంలో సుదీర్ఘంగా కొనసాగిన ఈ "మహాపాద యాత్ర"లో జనసేన సీనియర్ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, కోటి గ్రామ జనసేన యూత్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటును అమ్ము కోవద్దు నమ్ముకోండి

**విశాఖపట్నం, మార్చి 6 (యదార్థవాది):** ఓటును అమ్ముకోవద్దని పౌరులంతా ఓటును నమ్ముకోవాలని సెంచూరియన్ యూనివర్సిటీ విసిఆచార్యజిఎస్ఎన్‌రాజుకోరారు.నిజాయితీపరుడు పోరాటయోధుడు జోగుల కోసం చేసిన వ్యక్తి హేమంత్ కుమార్. బ్యాలెట్ పేపర్లో 37 నెంబర్ పై ప్రతి ఒక్కరూ ఒక ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా హేమంత్ బరిలో ఉన్నాడని అటువంటి వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. సోమవారం విశాఖలో డాబా గార్డె ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హేమంత్‌కు తన మద్దతు ఉంటుందని మేధావులు ఉద్యోగులు అధికారులు విద్యార్థులు పట్టభద్రులు నిరుద్యోగులు ఆయనకు ఓటు వేయాలన్నారు.20 ఏళ్లగా ఆయన ఎన్నో పోరాటాలు చేశారని కరోనా సమయములో సేవలు మరెవరు చేయలేదని జిఎస్ఎన్ రాజు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రలో పట్టబద్రులు ఎక్కువమంది ఉన్నారని ఆయనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే అసలు నిరుద్యోగుల సమస్యలపైనే కాకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తాడని తెలిపారు. హేమంత్ మాట్లాడుతూ ఒక్క ఎమ్మెల్సీ పదవి కోసం 37 మంది పోటీ చేస్తున్నారంటే ఎక్కడికి పోతుంది అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా కృషి చేస్తానన్నారు.

### ప్రతి పోలీసుకు హెల్త్ ఫైల్..

# హరిత హారం కోసం 270 కోట్లు ఖర్చు పెట్టినం

- 27 కోట్లు మొక్కలు నాటినం
- రాష్ట్రంలో 7 శాతం గ్రీన్ కవర్ పెరిగింది
- 23.75 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ కు శంకుస్థాపన
- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావ్



**సంగారెడ్డి, మార్చ్ 6 (యదార్థవాది):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావ్ అన్నారు. సోమవారం సంగారెడ్డి నియోజక వర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంబి%శీ%చారు. అన%శీ%తరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సేవలు అందించుటకు సంగారెడ్డి లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న క్రిటికల్ కేర్ యూనిట్‌కు మంత్రి శంకుస్థాపన చేశామన్నారు.కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా రూ.1.30 కోట్లతో నూతన రేడియాలజీ యూనిట్(హబ్)ను ప్రారంభం చేశామని తెలిపారు. మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడిన కటిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.జిల్లాలో డాక్టర్లు సిబ్బంది బాగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 83 శాతం ప్రసవాలు జరుగుతున్నాయన్నారు. సంగారెడ్డి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచారని డాక్టర్లు సిబ్బందిని అభినందించారు. 90 శాతం ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఆసుపత్రిలోని వెల్ నెస్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ ఆరోగ్య రక్షకు సంబంధించిన హెల్త్ క్యాంపును మంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలో అన్నీ వర్గాలు సంఘాలు కోర్కెలు తీర్చాలని కొరితరని పోలీసులు మాత్రం కోరారని అందుకే ముఖ్య మంత్రి కేసియర్ ఆలోచించి పోలీస్ ఆరోగ్య రక్ష పథకం అమలు చేశారని తెలిపారు.ప్రతి పోలీసు కు హెల్త్ ఫైల్ ఉండాలని అన్నారు.అందులో టెస్టులో మందులు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అనంతరం మెడికల్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. కాలేజీలోని "ఈ" లైబ్రరీని ప్రారంభించారు. మెడికల్ కాలేజీ విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించిన మంత్రి మెడికల్ కాలేజీలో ఉన్న వసతులు, ఇబ్బందులపై విద్యార్థులతో ఆరా తీశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 12 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని వివరించారు. మెడికల్ కాలేజీలలో దేశంలో ఎక్కడా లేని విధంగా సీట్లను కేటాయిస్తున్నామన్నారు. కాలేజీల్లో విద్యార్థులు ఎలాంటి ర్యాగింగ్ లకు పాల్పడవద్దని, ఎవరైనా ర్యాంగింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.అనంతరం సంగారెడ్డిలోని తారా డిగ్రీ కళాశాలలో అదనపు గదులను ప్రారంభించి విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. అనంతరం సంగారెడ్డి బైపాస్ రోడ్డు నుంచి దువా ప్రైవేట్ ఆసుప్రతి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మానిక్యం, కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మీ, వైస్ చైర్ పర్సన్ లతా విజయేందర్ రెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వాణి, ఆసుపత్రి సూపరింటెండెంట్డాక్టర్అనిల్‌కుమార్,జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా, మార్చి 6 (యదార్థవాది): ఏఎస్ రావు నగర్ డివిజన్లోని అణుపురం కమ్యూనిటీ హాల్లో సొలిస్ హాస్పిటల్, అభయ ప్రో ఫ్యాషన్, జొయ్ అలుకాస్, బిఎల్ అర్ ట్రస్ట్, ఈక్విటాస్ వారి సహకారంతో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అభయ 13వ వార్షికోత్సవం వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వివిధ రంగాల్లో సేవలందించిన మహిళాలకు అవార్డులు, సర్టిఫికెట్లు ఎమ్మెల్యే బేతి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి, అభయ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఉషా, అభయ ఫౌండర్ శేషు, సుచిత్ర రెడ్డి, ఝాన్సీ, కివి శర్మ, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జురి పావని మణిపాల్ రెడ్డి, కీసర సర్పంచ్ మాధురి,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, అనుముల నర్సింహ రెడ్డి, ఎం.డి బాజీ భాష, రాజేశ్వరరావు, ఈక్విటీస్ బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్ జోయ్ అలుకాస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్, అణుపురం అసోసియేషన్ సెక్రెటరీ రామ కృష్ణ. సమర్పకుల సంస్థల సిబ్బంది, అభయ అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి మూడు క్వింటాళ్ల బియ్యం



**చిలకలూరిపేట, మార్చి 6 (యదార్థవాది):** పట్టణములోని బాపూజీ వృద్ధాశ్రమమునకు మూడు క్వింటాళ్ల బియ్యాన్ని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జాన్ సైదా మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా బాపూజీ వృద్ధాశ్రమము నిర్వాహకులు వృద్ధులకు నిరాటంకంగా అన్నదానం చేస్తున్నారు. వృద్ధుల పట్ల వారు చేస్తున్న సేవా చాలా గొప్పది, మా వంతు సహాయము మేము చేస్తున్నామని జాన్ సైదా అన్నారు. అనంతరం ఆశ్రమములోని వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ భాషా, షేక్ కరిముల్లా,ఆశ్రమ నిర్వాహకులు రామకృష్ణ, మురికిపూడి ప్రసాద్, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్, కరీమ్, లాలూ జిలాని ఇమ్రాన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారీపై ఉక్కు పాదం
### తొర్రూర్ ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసు



**నర్సింహులపేట, మార్చి 6 (యదార్థవాది)** గుడుంబా తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని తొర్రూర్ ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసు అన్నారు. డిప్యూటీ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్ వరంగల్ వారి ఆదేశాల మేరకు శనివారం నరసింహుల పేట మండల కేంద్రంలో మర్రి ముత్తమ్మ, మండలంలోని పడమటి గూడెం శివారు చారి తండా చెందిన జాతోత్ బొందమ్మ,భారతివీరు ముగ్గురిని మండల తహసిల్దార్ వివేక్ ముందు బైండోవర్ చేశారు. పరిసర ప్రాంతాల్లో గుడుంబా తయారు చేస్తున్నారన్న సమాచారంతో నాటుసార తయారు చేస్తున్న వారిపై దాడులు నిర్వహించి ముగ్గురిపై ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారివద్దనుండి 20లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబా తయారు చేసిన వారిపై ప్రత్యేక దాడులు నిర్వహించి వారిని కఠినంగా శిక్షించి పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఒకసారి కేసు అయిన తర్వాత మళ్లీ రెండవ కేసు అయితే ఒక లక్ష రూపాయలు జుర్మాన, లేక జైలు శిక్ష పడుతుందని ఎస్సై తెలిపారు,తమ వెంట ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్మధుకర్ సత్యప్రసాద్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాక గ్రామ రూట్ మ్యాపు పరిశీలన



**ధర్మారం, మార్చి 6 (యదార్థవాది):** పత్తిపాక గ్రామంలో శిక్షణ కలెక్టర్లు సందర్శనలో భాగంగా సోమవారం రోజున పత్తిపాక గ్రామంలో శిక్షణ కలెక్టర్ల అధ్వర్యంలో నిర్వహించిన పత్తిపాక గ్రామం రూట్ మ్యాప్ ను పరిశీలించిన ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ బలరాం రెడ్డి, మేడారం సింగిల్ విండో చైర్మన్,సహకార సంఘాల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ముత్యాల బలరాం రెడ్డి,సర్పంచ్ బద్దం సుజాత రవీందర్ రెడ్డి,ఎంపిడిఓ భీమా జయశీల,ఎంపీఓ రమేష్, వెటర్నరీ డాక్టర్ కిషోర్ కుమార్,ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గూడూరి లక్ష్మణ్ వార్డు సభ్యులు పరిశీలించారు. పత్తిపాక గ్రామంలో శిక్షణ కలెక్టర్లు కలియ తిరిగి రూట్ మ్యాప్ గురించి వివరాలు అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తపరిచారు.

స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ అధికారులు ఈ రోజు గ్రీవిన్స్ లో వచ్చిన 120 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామం రేగడి తండాకు చెందిన బానోత్ రాంజీ నాయక్ సర్వే నెం.402/అ/2, 402/ఆ/2, లలోని 12.20 ఎకరాల తన భూమి గతంలో వివాదంలో ఉండి ఇప్పుడు కోర్టులో తనకు అనుకూలంగా గత డిసెంబర్ లో తీర్పు వెలువడినందున తన పేరుపై పట్టా పాసుపుస్తకము ఇప్పించగలరని కోరారు. బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన కె.వీరస్వామి గ్రామానికి చెందిన రెండు చెరువులలో చేప పిల్లలు పెంచుకొని దాదాపు 50 మంది సొసైటీ కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని కాని అదే చెరువులో గొల్లగూడెం గ్రామానికి చెందిన కొంతమంది రైతులు అక్రమంగా బావి తవ్వి, భూమిని అక్రమించుకుని సేద్యం చేస్తున్నారని దాని వలన చెరువు వైశాల్యం తగ్గి చేపపిల్లలు



పెంచుకోవడానికి ఇబ్బందిగా ఉన్నదని,ఆర్దికంగా నష్టపోతున్నామని పరిశీలించి చర్యలు తీసుకుని తగిన న్యాయం చేయాలని కోరారు. టి డబ్ల్యూ జె ఎఫ్,జిల్లా అధ్యక్షులు మట్టూరి నాగేశ్వర్ రావు పట్టణంలో ఉన్న కిరాణా షాపులలో కల్తీ టీ పౌడర్ విక్రయిస్తున్నారని, మరియు హొటల్స్ ,బేకరీ షాపులు,టిఫిన్ హొటల్స్ లో నాణ్యత పాటించకుండా ఉండడం వలన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని వెంటనే తనిఖీలు నిర్వహించి షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత 24 సంవత్సరాల నుండి మహబూబాబాద్ పట్టణంలోని సర్వే.నెం.287 ఆర్.టి.సి కాలనీలో నివసిస్తున్న పి.సుభద్ర తన 200 చదరపు గజాలలో స్థలమునకు రెవెన్యు అధికారులు డిమాండ్ నోటీస్ ఇవ్వగా డి.డి రూపంలో తహశిల్దార్ పేర డబ్బులు చెల్లించి రశీదు పొందినామని గత 8 సంవత్సరాలుగా తమ ఇంటి స్థలమును రెగ్యులర్ చేయలేదని తమ సమస్య పరిష్కరించి జి.ఓ.నెం.59 ప్రకారం రెగ్యులరైజ్ చేయించగలరని కలెక్టర్ ని కోరారు. డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామములోని సత్యతండా కు చెందిన బానోత్ చరణ్ మరిపెడ బంగ్లాలోని తెలంగాణా రాష్ట్ర బాలుర సంక్షేమ రేసిడేన్సియల్ జూనియర్ కళాశాల లో గత సంవత్సరం ఇంటర్మీడియేట్ చదువు పూర్తి చేసుకొని జెఈఈ ప్రవేశ పరీక్షలోజార?ండ్ రాష్టంలోని ఐఐటి ధన్బాద్ లో సెలెక్ట్ అయ్యానని తను బీద కుటుంబానికి చెందిన వాడినని తన పై చదువులకు ల్యాప్ టాప్ ఎంతో అవసరమని తన కుటుంబ ఆర్దిక పరిస్థితులను అర్థం చేసుకొని తనకు ల్యాప్ టాప్ ఇప్పించేందుకు సహాయం చేయాలని అభ్యర్దించారు. ఈ ప్రజావాణి లో జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**నారాయణపేట, మార్చి 6 (యదార్థవాది):** నారాయణపేట జిల్లాలో సోమవారం జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు కృష్ణ, మాగనూరు పోలీస్ స్టేషన్ల ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, పెండింగ్ కేసుల వివరాలను ఎస్.ఐ లు ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాది దారులతో మర్యాద పుర్యకంగా వుంటూ వారి సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో మంచి క్రమశిక్షణ కలిగి ఉండి సమయపాలన పాటించాలని తెలిపారు. ఆన్ లైన్ వినియోగించు విధానముపై అందరికి అవగాహన ఉండాలని, ఆన్లైన్లో కేసుల వివరాలు నమోదు చేయడం మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి పిటిషన్ ను ఆన్లైన్లో నమోదు చేయాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని సూచించారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే



స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి ప్రతి పెండింగ్ కేసును త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని గ్రామాలలోని సమస్యలు తెలుసుకుని పై అధికారులకు తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని, గ్రామాలలో సీసీ కెమెరాలు సైబర్ నేరాల పైన ట్రాఫిక్ నిబంధనల పైన ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సీతయ్య, కృష్ణ ఎస్సై విజయ్ భాస్కర్, మాగనూరు ఎస్సై నరేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కబడ్ధార్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నిజామాబాద్, మార్చి 6 (యదార్థవాది):** రెడ్డి ఆహంకారపు డబ్బుమదంతో బడుగుబలహీన వర్గాలబిడ్డ నిఖార్సయి exన తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు.సుధాకర్ గౌడ్ ను అసభ్యపదజాలంతో దూషిస్తూ నీ హాస్పటల్ కూల్చేస్తాం అని బెదిరిస్తు ఫోన్ లో బెదిరింపులకు పాల్పడి డబ్బుమదంతో కులదురహంకారంతో నోటికి ఎంత వస్తే అంతే మాట్లాడిన కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తగిన విదంగా బుద్ధిచెబుతామని సర్వాయిపాపన్న మోకుదెబ్బ(గౌడ సంఘము)రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే. వీరస్వామిగౌడ్ మడ్డిపడ్డారు.



బడుగుబాలహీన వర్గాల ఓట్లతో గెలిచి అధికార మదంతో మాట్లాడిన మాటలు వెనక్కు తీసుకోని వెంటనే క్షమాపణ చెప్పాలని వీరస్వామిగౌడ్ అన్నారు.75 ఏళ్ల అగ్రవర్ణ పార్టీల పాలనలో నేటికి బహుజనులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగకుండా అణిచివేస్తు బెదిరింపులకు గురిచేస్తు నోటుఓటు రాజకీయం చేస్తు అణగారిన వర్గాలకు అధికారం అందకుండా చేస్తున్నారని డాక్టర్ బి.ఆర్. అంబేత్కర్ మంచి స్వపరిపాలన కొరకు సామాన్యులకు ఓటుహక్కు కల్పిస్తే దాన్ని నోటుతో కొనుక్కొని అధికారం అడ్డంపెట్టుకుని సామాన్యుని నోరు నొక్కుతున్నారని ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలతో రాబోయే రోజుల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి లాంటి వ్యక్తులకు బుద్దిచెప్పే విదంగా ప్రజలు చైతన్యవంతులు కావాలని వీరస్వామిగౌడ్ అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో వెంకటరెడ్డి లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉంటే గుండాలు రౌడీలు కూడా ప్రజాప్రతినిధులు ఐన ఆశ్చర్యపోవల్సిన అవసరం లేదని వీరస్వామిగౌడ్ అన్నారు.రాబోయే రోజుల్లో చెరుకు.సుధాకర్ గౌడ్ కు ఎలాంటి హాని జరిగిన పూర్తి బాధ్యత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దే అని వీరస్వామిగౌడ్ అన్నారు.ఇప్పటికైనా చెరుకు.సుధాకర్ గౌడ్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని వీరస్వామిగౌడ్ డిమాండ్ చేశారు.

# స్వర్గీయ వేముల సురేందర్ రెడ్డి విగ్రహానికి నివాళులు

- హోంమంత్రి మహమూద్ అలీ
- వేముల సురేందర్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మహమూద్ అలీ
- బాల్కొండ నియోజకవర్గ పర్యటనకు వచ్చిన హోంమంత్రి కి ఘన స్వాగతం పలికిన మంత్రి వేముల,బిఆర్ఎస్ శ్రేణులు

**బాల్కొండ, మార్చి 6 (యదార్థవాది):** సోమవారం నాడు బాల్కొండ నియోజకవర్గ పర్యటనకు వచ్చిన రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీకి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బాల్కొండ మండల కేంద్రంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన హోంమంత్రి మహమూద్ అలీ హైదరాబాద్ నుండి నేరుగా వేల్పూర్ లోని మంత్రి వేముల నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు పుష్పగుచ్చం అందించి వేముల స్వాగతం పలికారు. మంత్రి నివాసంలో తేనీటివిందు అనంతరం స్వయంగా మంత్రి వేముల వాహనం నడుపుతూ.. బాల్కొండ ప్రోగ్రాం కు బయలు దేరారు. మార్గ మధ్యలో



వేల్పూర్ X-రోడ్ వద్ద స్వర్గీయ వేముల సురేందర్ రెడ్డి విగ్రహానికి హోంమంత్రి నివాళులు అర్పించారు. ఉద్యమంలో ఆయనతో ఉన్న అనుబంధాన్ని హోం మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాంత రైతాంగం కోసం విశేష సేవలు అందించిన గొప్ప నాయకుడు స్వర్గీయ వేముల సురేందర్ రెడ్డి గారని అన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని హోంమంత్రి కొనియాడారు.

# శివ కుమార్ జిన్న" ని సాహిత్య రంగంలో..

### కృషికి సేవలకు గాను "విశిష్ట సేవా పురస్కారం

**మోర్తాడ్, మార్చి 6 (యదార్థవాది)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, "తెలంగాణా సామాజిక రచయితల సంఘం" ఆద్వర్యంలో, కరీంనగర్ జిల్లా ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన "జాతీయ స్థాయి కవి సమ్మేళనం" వేడుకలో దొన్కల్ గ్రామ యువకుడు, వర్ధమాన సామాజిక - సినీ గీత రచయిత ఐన " శివ కుమార్ జిన్న" ని సాహిత్య రంగంలో చేస్తున్న కృషికి సేవలకు గాను "విశిష్ట సేవా పురస్కారం" తో సత్కరించి, జ్ఞాపికను మరియు పురస్కార పత్రాన్ని బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా హాజరైన సినీ గీత రచయిత దర్శకులు డా" వడ్డేపల్లి కృష్ణ, కరీంనగర్ జెడ్ పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, తెలంగాణ సామాజిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డి గార్ల చేతుల మీదుగా ఈ అవార్డును గీత రచయిత శివ కుమార్ జిన్న అందుకున్నారు.అలాగే ఈ కవి సమ్మేళనం కోసం శివ కుమార్ రచించిన "మహి"ళ అనే శీర్షిక గల కవిత, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విడుదల చేయబోతున్న 116 మంది కవులతో కూడిన "వనితా వందనం" అనే కవితా సంకలన పుస్తకంలోకి ఎంపిక చేయబడింది. ఇందుకు గాను శివకుమార్ని సామాజిక తెలంగాణ రచయితల సంఘ రాష్ట్ర కమిటీ కూడా శాలువతో సత్కరించి,ప్రశంసా



పత్రాన్ని అందజేసారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యంగ్య రచయిత- హాస్యబ్రహ్మ-ఈనాడు జర్నలిజం స్కూల్ మాజీ ప్రిన్సిపాల్ డా" శంకర్ నారాయణ,తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర సహ అధ్యక్షుడు శ్రీ కామిడి సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ రావుల రాజేశం, SRR ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా" కల్వకుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటును అమ్ము కోవద్దు నమ్ముకోండి



**విశాఖపట్నం, మార్చి 6 (యదార్థవాది):** ఓటును అమ్ముకోవద్దని పౌరులంతా ఓటును నమ్ముకోవాలని సెంచూరియన్ యూనివర్సిటీ విసిఆచార్యజిఎస్ఎన్రాజుకోరారు.నిజాయితీపరుడు పోరాటయోధుడు జోగుల కోసం చేసిన వ్యక్తి హేమంత్ కుమార్. బ్యాలెట్ పేపర్లో 37 నెంబర్ పై ప్రతి ఒక్కరూ ఒక ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా హేమంత్ బరిలో ఉన్నాడని అటువంటి వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. సోమవారం విశాఖలో డాబా గార్డె ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హేమంత్కు తన మద్దతు ఉంటుందని మేధావులు ఉద్యోగులు అధికారులు విద్యార్థులు పట్టభద్రులు నిరుద్యోగులు ఆయనకు ఓటు వేయాలన్నారు.20 ఏళ్లగా ఆయన ఎన్నో పోరాటాలు చేశారని కరోనా సమయములో సేవలు మరెవరు చేయలేదని జిఎస్ఎన్ రాజు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రలో పట్టబద్రులు ఎక్కువమంది ఉన్నారని ఆయనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే అసలు నిరుద్యోగుల సమస్యలపైనే కాకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తాడని తెలిపారు. హేమంత్ మాట్లాడుతూ ఒక్క ఎమ్మెల్సీ పదవి కోసం 37 మంది పోటీ చేస్తున్నారంటే ఎక్కడికి పోతుంది అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా కృషి చేస్తానన్నారు.

## పోచారంలో హెూలీ సంబరాలు



**ఎడపల్లి, మార్చ్ 6 (యదార్థవాది)** ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో సోమవారం నాడు హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని చిన్న,పెద్ద అనే తేడా లేకుండా గ్రామంలో తిరుగుతూ ఒకరినొకరు రంగులు పూసుకుని హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇస్తారి, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
### ముఖ్య అతిథిగా విచ్చేసిన బోధన్ ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా



**ఎడపల్లి, మార్చ్ 6 (యదార్థవాది):** ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు మీడియం పాఠశాలలో) సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోధన్ నియోజకవర్గ శాసనసభ్యు లు మహమ్మద్ షకీల్ అమీర్ సతీమణి ఆయేషా ఫాతిమా ముఖ్య అతిదిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు మహిళా దినోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు,ఆయేషా ఫాతిమా తో కలిసి వివిధ క్రీడాపోటిల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళా దినోత్సవప్రాముఖ్యత గురించి ఆయేషా ఫాతిమా వివరించారు. ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రజిత యాదవ్, గ్రామ సర్పంచ్ ఆకుల మాధవి, ఎంపీటీసీలు మనిషా రెడ్డి, నాయుడు స్రవంతి పోతన్న, జైతాపూర్ ఎంపీటీసీ పి.పద్మ ముత్తన్న, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు కె. సాయిలు, ఉపాధ్యాయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# పేటలో బిజెపి నిరసన దీక్ష

**పెద్ద శంకరంపేట్ మార్చి 6 (యదార్థవాది)** తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అత్యాచారాలకు వ్యతిరేకంగా హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలో పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్ పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే మహిళలపై అత్యాచారాలకు అఘైత్యాలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇటీవలే మెడికో విద్యార్థి గిరిజన బిడ్డ ప్రీతి నాయక్ కేసులో నిందితులను ఉరితీయాలని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఆయన వెంట బూరుగుపల్లి మాజీ సర్పంచ్ కాశీరాం. పేట మండల బిజెపి నాయకులు మండల శ్రావణ్ బోరాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీరుస్తున్న అభయం ఫుడ్ బ్యాంక్



**టెక్కలి,మార్చి6 (యదార్థవాది)** టెక్కలి పరిసరప్రాంతాల్లో ఉన్న అన్నార్తుల ఆకలి తీర్చలనే ఆలోచనతో టెక్కలి అభయం యువజన సేవా సంఘం అంబేద్కర్ జంక్షన్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ఫుడ్ బ్యాంక్ ద్వారా 365 రోజులు మధ్యాహ్నం 12 గంటలకు ఫుడ్ ప్యాకెట్స్ ను అందజేస్తున్నారు. దాతలు సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా 200 రోజులు విజయవంతంగా పూర్తిచేసుకుందని అభయం యువజన సేవాసంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. ఆసరలేని వృద్ధులకు, భిక్షాటన జరుపుకొని జీవించే అభాగ్యులకు ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని అన్నదాతలు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికొంతమంది దాతలు ముందుకు వస్తే 365 రోజులు మధ్యాహ్నం తోపాటు రాత్రి సమయంలో కూడా అన్నార్తుల ఆకలి తీర్చుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అభయం యువజన సేవాసంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తోపాటు సెక్రటరీ లాడి కామేశ్వర రావు, సంఘ సభ్యులు యన్ సింహాచలం, బోయిన నాగరాజు, ధర్మవరపు పూర్ణాచారి, యమ్ లక్ష్మి నారాయణ, నేటి అన్నదాత గేదెల హరహర రెడ్డి కుటుంబీకులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన జడ్పిటిసి పద్మజా రెడ్డి



**చంద్రగిరి మార్చి 6 (యదార్థవాది)** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం అచ్చమ్మ అగ్రహారంలోని ఎంపీపీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సోమవారం పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ వారంలో రెండు రోజులు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగా అచ్చమ్మ అగ్రహారం ఎంపీపీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సోమవారం పరిశీలించడం జరిగిందని తెలిపారు.తరగతి గదులను,విద్యార్థుల సామర్థ్యాలను,ఆట స్థలమును,వంట గదిని పరిశీలించారు.మధ్యాహ్న భోజనం రుచి చూసి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థుల హాజరు పట్టిలను తనిఖీ చేశారు.పాఠశాలకు అవసరమైన బోరు మోటర్ ను మంజూరు చేస్తూ,వెంటనే మోటర్ ను బిగించిచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ సేవాదళ్ కార్యదర్శి నంగా బాబు రెడ్డి విద్యుత్ శాఖ ఏఈ,ప్రధానోపాధ్యాయులు జార్జి ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరంగా సీఎం రిలీఫ్ ఫండ్



**హబ్సిగూడ, మార్చి 6 (యదార్థవాది)** ఉప్పల్ ఎమ్మెల్యే నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన చెక్కు లను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి, నాచారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, చిలుకా నగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు పల్లే నరసింగరావు కుంటి కృష్ణ, నంది కంటి శివ, అరటికాయల వంశీ తదితరులు పాల్గొన్నారు.



ఇతర రాష్ట్రాల నుండి, లోకల్ పాడి గేదెలను కొనుగోలు చేయిస్తామని గత మూడు నెలలుగా కాలయాపన చేస్తూ, లబ్దిదారులను కార్యాలయాల చుట్టు తిప్పించుకుంటు ఇబ్బందులకు గురిచేస్తున్నారని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్సీలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కు బాధితులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో భాగంగా నాగయ్యపల్లి గ్రామానికి చెందిన ఎడుగురు లబ్దిదారులకు ఇంతవరకు గేదెలను అందియ్యకుండా వారిని నరకయాతన పెడుతున్నారని,పెంచికలపేట నీరుకుళ్ళ,ఊరుగొండ, ఆత్మకూరు తదితర గ్రామాల లబ్దిదారులు ప్రతి సోమవారం గ్రీవెన్సీలో ఫిర్యాదులు ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వాతావరణకు తట్టుకునేందుకు లోకల్ గేదెలను అందించాలని లబ్దిదారులు డిమాండ్ చేస్తున్నారన్నారు. అటు బ్యాంకర్స్,ఇటు జిల్లా ఎస్సీ కార్పోరేషన్ అధికారులు లబ్దిదారులపై సవతి తల్లి ప్రేమ ఒకల పోస్తున్నారన్నారు. రెండవ విడతలో లబ్దిదారులకు పాడిగేదెలను అందించి పేద కుటుంబాలను ఆదుకోవల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాడి గేదెల యూనిట్ లబ్ధిదారులు రాజయ్య, కుమార్, లలిత, కాంత, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుతో పేదలకు మేలు



**సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షుడు పొడువు శ్రీనివాస్**

శంకర్ పల్లి మార్చి 6 (యదార్థవాది) కంటి వెలుగు పథకం నిరుపేదలకు ఎంతో మేలు చేస్తుందని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు సర్పంచ్ పొడువు శ్రీనివాస్ అన్నారు. సోమవారం శంకర్పల్లి మండలం గోపులారం గ్రామంలో శంకర్పల్లి సర్పంచ్ శ్రీనివాస్ ఎంపీడీవో వెంకయ్య గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించడంతో నిరుపేదలందరూ ఈ కంటి వెలుగు పథకంలో కంటి పరీక్షలు, మందులు కంటి ఆపరేషన్ లో నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,గ్రామ కార్యదర్శి సుదర్శన్ ఆశ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో పెరిగిన భక్తుల రద్దీ



**శ్రీకాళహస్తి మార్చ్ 6 (యదార్థవాది)** శ్రీకాళహస్తీశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. పౌర్ణమి కావడంతో పూజలకు అధిక మంది భక్తులు తరలివచ్చారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి పాలక మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వయంగా రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. కంచు గడప వద్ద పర్యవేక్షణ చేస్తూ త్వరగా భక్తులకు దర్శనం అయ్యేలా చర్యలుచేపట్టారు. పాల్గణ మాసంలో పౌర్ణమి సోమవారం కావడంతో శ్రీకాళహస్తి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో విపరీతమైన రద్దీ నెలకొనడం ఓవైపు అద్దదారుల దర్శనాలకు వీఐపీలు పేరిట అధికంగా వెళుతున్న ఫిర్యాదులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి పాలక మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణ చేపట్టారు. కంచు గడప వద్ద పర్యవేక్షణ చేస్తూ క్యూలైన్లను క్రమబద్ధీకరిస్తూ త్వరగా దర్శనానికి వెళ్లేలా చర్యలు చేపట్టారు. విఐపి ల పేరిట ఎవరు వచ్చినా ప్రత్యేక దర్శన టికెట్లు కొనుగోలు చేసేలా చేశారు. క్యూలైన్లో రద్దీ అధికంగా ఉండడంతో చంటి బిడ్డల తల్లులు ఇబ్బంది పడుతూ ఉండటంతో వారికి ప్రత్యేకంగా దర్శనం ఏర్పాట్లను ఛైర్మన్ కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ నేత

***విద్యార్థులలో పరిశోధనా శక్తిని ప్రోత్సహించాలి : బండారి లక్ష్మారెడ్డి**



**రామంతపూర్, మార్చి 6 (యదార్థవాది)** రామంతపూర్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే విద్యా, వైజ్ఞానికంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలి అని అన్నారు. సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల్లో దాగివున్న వ్యక్తిగత నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈ ప్రదర్శనలు దోహదపడతాయని భావితరాలకు ఉపయోగపడేలా వినూత్న ఆలోచనలతో వారిని మరింత ముందుకు వెళ్లేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించా లన్నారు. విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే వైజ్ఞానికం పై మక్కువ కలిగేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.విద్యార్థి దశనుంచే చదవుతోపాటు వైజ్ఞానికపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఉత్తమ శాస్త్రవేత్తలుగా తయారు చేయడానికి సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ లు పాల్గొన్నారు.

# పరీక్షల సమయంలో విద్యార్థుల భయాలు

**పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు**



**అనంతగిరి మార్చి 6. (యదార్థవాది)** మండల కేంద్రంలో పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం జరిగింది. విద్యార్థులు వైఫల్యం కావటం సహజం. అది ఓటమి కాదు. ఇది విజయం లో బాగమని భావించాలి. వైఫల్యం విజయానికి తొలిమెట్టు అని మానసిక వికాస నిపుణులు చారుగుండ్ల రాజశేఖర్ అన్నారు.పరీక్షలు అనగానే భయం, ఆందోళన కల్గటం సహజం. అయితే దాన్ని అధిగమించాలి. భయం వీడితే విజయం మీదే కావున ప్రణాళికబద్దంగా శ్రద్ధగా చదివితే విజయం సాధించటం సాధ్యమని చారుగుండ్ల రాజశేఖర్ స్ఫూర్తి నింపారు. విద్యార్థులు సాంకేతికతని పెంచుకొని, ఆంగ్ల బాష పట్ల పట్టు సాధించాలి. కమ్యూనికేషన్ బాగా పెంచుకోవటం ద్వారా వేగంగా పురోగతి సాధించవచ్చు అని రాజశేఖర్ ప్రేరణ ఇచ్చారు. వైఫల్య గాధలు, మానసిక ప్రశాంతత, సమయపాలన, పుస్తకపఠనం, ఆత్మవిశ్వాసం, పరిపూర్ణతా సాధనా మార్గాలు, యోగ అనేక అంశాలను వివరించారు. ఈ కరెక్రమంలో హెడమాస్టర్ భారతి ,సుకన్య, శ్రీనివాసరావు, ఏడు కొండలు పాలవరం హెడమాస్టర్ లింగారెడ్డి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



**ఉప్పల్, మార్చి 6 (యదార్థవాది)** ఉప్పల్ డివిజన్ లోని మాలబస్తీలో ఆదివారం రాత్రి జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. మున్సిపల్ అధికారులు, కాలనీవాసులతో కలిసి రజితపరమేశ్వర్ రెడ్డి పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మహేశ్వరం రాజ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,అస్లాం ,ప్రశాంత్ రెడ్డి ,బూత్కూరి మదన్ గౌడ్ ,పాలదుగు లక్ష్మణ్ ,మహేశ్వరం వెంకటేష్ ,బాబి ,నారం హరి ,నారం శేఖర్ ,మహేశ్వరం రవి ,అసిఫ్ ,అఫ్రోజ్ ,వాహెద్ ,తదితరులు పాల్గొన్నారు.



**ఉప్పల్, మార్చి 6 (యదార్థవాది)** ఉప్పల్ డివిజన్ లోని లక్ష్మీనారాయణ కాలనీ కమాన్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. లక్ష్మీనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కమాన్ ఏర్పాటు చేశారు.కమాన్ ఏర్పాటు పట్ల అసోసియేషన్ ప్రతినిధులను ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి గారు అభినందించారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ లూకాస్ ,నాగేశ్వరరావు ,శ్రీధర్ ప్రసాద్ ,సురేందర్ రెడ్డి ,మధు బాబు, బ్రహ్మచారి బిక్షపతి చారి, బ్రహ్మం సార్, రాజగుప్త, జాకీర్, శ్రీను, చిన్న ,ప్రసాద్, బెస్తరాజు, హరి, నిరంజన్ రావు, మహేష్ యాదవ్, కుమార్ యాదవ్, విజయ్ కుమార్, దశరథ చారి, శోభన్ బాబు, మీసాల రాములు, పి నరసింహ, డాక్టర్ రాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి



**వినుకొండ మార్చి 6 (యదార్థవాది)** వినుకొండమండలం చీకటిపాలెం గ్రామం మోడల్ స్కూల్ దగ్గరలో కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురి వ్యక్తులు మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై మార్కాపురం వైపు వెళ్తుండగా వారిని వినుకొండ వైపు వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ప్రమాదం సంభవించింది. మృతులు పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామానికి చెందిన ముదిరాజ్ కాలనీ కాపరస్తులైన పోతునిడి చెంచు(40) కుప్పనబోయిన వీరయ్య (35) ఇద్దరు వ్యక్తులకు తల భాగాలలో తీవ్రమైన గాయమైనందున మృతులు అక్కడికక్కడే మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కుటుంబీకులు కన్నీటి పర్యంతమయ్యారు.

## తిరునాళ్లలో ఉచిత వైద్య శిబిరం



**ఎడ్లపాడు మార్చి 6 (యదార్థవాది)** మండల పరిధిలోని చెంగిజ్ ఖాన్ పేట గ్రామ సచివాలయం పరిధిలో వెంచేసి ఉన్నా శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి 39 వ తిరునాళ్ల ఉత్సవాలను పురస్కరించుకొని దేవస్థానం కమిటీ వారు గ్రామ సర్పంచి విజ్ఞప్తి మేరకు ఎడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గోపినాయక్ ఆదేశాను సారం దేవస్థానం వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ కోటేశ్వరరావు, హెచ్ వి గంగానమ్మ , ఏ ఎన్మమ్ మసమ్మా, హెల్త్ అసిస్టెంట్స్ వెంకటేశ్వర రెడ్డి, బుజ్జి, ఎం ఎల్ హెచ్ పి శ్రీలక్ష్మి , ఆశ కార్యకర్తలు పాల్గొని తిరునాళ్లకు వచ్చిన భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నారు.

## విద్యుత్ స్తంభంపై మంటలు



**బాగ్ అంబర్ పేట్, మార్చ్ 6 (యదార్థవాది)** బాగ్ అంబర్ పేట్ డివిజన్ కుమ్మరి వాడి ప్రాంతంలో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కరెంటు స్తంభంపై మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో స్తంభంకు ఉన్న కరెంటు తీగలు కాలి బుగ్గయ్యాయి. ఇది గమనించిన స్థానికులు నీళ్లు చల్లి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు . ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం గానీ ఆస్తి నష్టం కానీ జరగలేదు. సంఘటన స్థలాన్ని స్వామి వివేకానంద యువసేన అధ్యక్షుడు దేవరుప్పుల శ్రీకాంత్ సందర్శించి విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు ఇలాంటి ప్రమాదాలు జరక్కుండా ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## దుర్గయ్యను సన్మానించిన మదన్ రెడ్డి



నర్సాపూర్, మార్చి 6 (యదార్థవాది) : కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట వార్డు మెంబర్ దొంతుల దుర్గయ్యను ఎమ్మెల్యే మదన్ రెడ్డి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ గ్రామ అభివృద్ధికి ప్రతిక్షణం పాటుపడుతూ పనిచేస్తున్న దొంతుల దుర్గయ్యను ఎమ్మెల్యే మదన్ రెడ్డి అభినందించి శాలువాతో సన్మానించారు. తునికి లో ఏర్పాటుచేసిన ఆలయ కమిటీలో డైరెక్టర్గా సన్మానించారు. మరి పదవులు కొనసాగిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

## వైభవంగా బీరప్ప కళ్యాణం



పెద్ద శంకరంపేట, మార్చి 6 (యదార్థవాది): శంకరం పెట మండలంలోని మక్త లక్ష్మాపూర్ గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం లో కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్,పల్లె రవి,రాజు,జిన్నా అశోక్, లక్ష్మపూర్ గ్రామ కూర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వాలంటీర్ ను నియమించిన జడ్పిటిసి

**పదవ తరగతి విద్యార్థుల స్నాక్స్ కు నగదు అందజేత**



పినపాక, మార్చి 06 (యదార్థవాది) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగినేపల్లిలో 8నుండి 10వతరగతి వరకు విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించుటకు ఉపాధ్యాయులు కొరత ఉండటం గమనించిన జడ్పీటీసీ దాట్ల సుభద్రాదేవి సోమవారం స్వతహాగా విద్యా వాలంటీర్ లను నియమించారు. విద్యా వాలంటరీ కి నెలకు మూడు వేల రూపాయలు చొప్పున మిగిలి ఉన్న రెండు నెలలకు కలిపి మొత్తం ఆరు వేల రూపాయలను జెడ్పిటిసి సుభద్రాదేవి వాసు బాబు అందజేశారు. దానితో పాటు పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉదయం సాయంత్రం స్నాక్స్‌లను అందించటం కోసం నెలకు మూడు వేల రూపాయల చొప్పున నగదును హెడ్మాస్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మలిపెద్ది సత్యవతి వెంకన్న, ఎంపిటిసి ఉమాదేవి సత్యనారాయణ గ్రామ అధ్యక్షులు పోకల రజపతిరావు బూర్గంపాడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెల్లం సాంబశివరావు సీనియర్ నాయకులు ఉగ్గసమ్మయ్య బత్తులచిన లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు రవి,అనురాధ, పిఈటి వీరన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోటి తలంబ్రాలతో.. పాదయాత్రగా వెళ్లిన భక్తులు



పినపాక, మార్చి 6 (యదార్థవాది) భద్రాచలంలో నిర్వహించనున్న శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబరాలతో పెనుపాక మండలం ఈ బయ్యారం దుర్గా పీఠం భక్తులు సోమవారం పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. కోటి తలంబ్రాలను మహిళలు భక్తిశ్రద్ధలతో వడ్లను గోటితో వెలిసి తీసుకు వెళుతున్న సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ బయ్యారం ఎస్సై షేక్ నాగుల్ మీరా ఖాన్ బందోబస్తు నిర్వహించారు.

### తునికి నల్ల పోచమ్మకు...

# ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది

- జాతరకు పలువురు మంత్రుల రాక
- నూతన ఆలయ కమిటీ ఏర్పాటు
- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నర్సాపూర్, మార్చి 6 (యదార్థవాది) మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో సోమవారం నూతన ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గం చైర్మన్ డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన తునికి నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ఏడుపాయల దుర్గమ్మ ఆలయానికి ఇచ్చిన నిధులు విధంగా తునికి నల్ల పోచమ్మ ఆలయానికి ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుతో చర్చిస్తా అన్నారు .అమ్మవారి కరుణ కటాక్షంతో ఎక్కువ నిధులు సీఎం నుండి వస్తే జాతర మరింత అభివృద్ధి చెంది భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు .మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడంతో పాటు జాతరకు వచ్చే భక్తులకు సరిపోయేటట్టు ట్యాంకును దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్మించే విధంగా కృషి చేస్తానన్నారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. జాతరలో అరాచకాలు చేయాలని ప్రయత్నించే వారిని గుర్తించి తన దృష్టికి తెస్తే వారిని ముందస్తు అరెస్టు చేసిలోపలవేస్తానన్నారు. చెడును సహించవద్దు చెడును నిర్మూలించినప్పుడే జాతర అభివృద్ధి జరుగుతుందన్నారు. జాతరకు ఎస్పీతో భద్రతా సిబ్బంది ఏర్పాటుచేసి సిబ్బందిని ఏర్పాటు చేస్తానన్నారు .జాతరకు మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లతోపాటు మంత్రులు ఎమ్మెల్యేలను ఆహ్వానిస్తామన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి తోపాటు 15 మంది డైరెక్టర్లను సన్మానించారు . అనంతరం 30 లక్షలతో ఆలయం వద్ద ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అతిథులు సేద తీరడానికి గెస్ట్ హౌస్ నిర్మిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఉమ్మడి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ఎంపీపీ రాజు నాయక్ వినోద జడ్పిటిసి కవిత టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైడిశ్రీధర్ గుప్తా ఆలయ ఈవో మోహన్ రెడ్డి మడల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్ మాజీ ఆప్షన్ మెంబర్ రహీం శివాంజనేయులు మైసగౌడ్ అమర్ సింగ్ సర్పంచులు సాయిలు ఎల్లం తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ రవన్న 7వ వర్ధంతి సభను జయప్రదం చేద్దాం

**హైదరాబాద లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే**

**"బిజెపి ఫాసిస్టు పాలను నిర్మూలిద్దాం**



కమ్మర్పల్లి, మార్చి 6 (యదార్థవాది) సుదీర్ఘకాలం సిపిఐ ఎంఎల్ ప్రజా పందా రాష్ట్ర కార్యదర్శిగా పని చేసి అమరుడైన కామ్రేడ్ రవన్న (రాయల సుభాష్ చంద్రబోస్) హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే 7వర్ధంతి సభను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా,, AIPKS రాష్ట్ర సహాయ కార్యదర్శి S.సురేష్,. G.కిషన్. AIPkMS జిల్లా అధ్యక్షులు,, లు మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి పాసిస్తూ ప్రమాదం పొంచి ఉందని.. ఈ ప్రమాదము నుండి భారతదేశాన్ని కాపాడాలని ప్రజలు, విద్యార్థులు మేధావులు ప్రజాస్వామిక వాదులు ఐక్యంగా ఉద్యమించే రోజులు వచ్చాయని అన్నారు..ఎన్నో పోరాటాలతో త్యాగాలతో ప్రపంచంలో ప్రజాస్వామిక హక్కులు ఆవిష్కరించబడ్డాయని, రాచరికలు పోయి రిపబ్లికులు ఏర్పడ్డాయి అన్నారు. బూర్జ్వ ప్రభుత్వాల నేతృత్వాల పౌర ప్రజాస్వామ్యకు హక్కులతో రాజ్యాంగాన్ని లిఖించబడ్డ, వాక్ స్వాతంత్రం, పత్రికా స్వాతంత్రం సంఘాలు పెట్టుకునే హక్కు, ఉద్యమాలు చేసే హక్కు సాధించుకోబడ్డాయి. నమ్మిన విశ్వాసాల కోసం నిలబడే స్వేచ్ఛ ప్రతి మనిషికి ఉందని అన్నారు. అవి రాజకీయ విశ్వాసాలు కావచ్చు ఇతర వ్యక్తిగత మత ధార్మిక విశ్వాసాలు కావచ్చు, లౌకిక ప్రజాస్వామ్యక భావాలు కావచ్చు,1789 ఫ్రెంచ్ విప్లవంలో మొదటిసారిగా ప్రజాస్వామ్యం అనే నినాదం ఆవిష్కరించిన దగ్గర నుండి సహజ పరిణామ క్రమంతో పాటు ఆ భావన సైతం విస్తృతం విశాలమైందన్నారు.కానీ 73 ఏళ్ల తర్వాత భారత రాజ్యాంగంలో ఆమోదించిన కొద్దిపాటి హక్కులు కూడా ప్రశ్నార్థకంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మరోపక్క నిరుద్యోగము పేదరికము అసమానతలతో పాటు సకల రంగాలలో సంక్షోభాలు ఎదురవుతున్నాయని దాని మాటున మత ఉన్మాదము మత విద్వేషము కట్టలు తెంచుకొని ప్రజల మీద స్వైర విహారం చేస్తు.. ప్రగతి నిరోధక, సంకుచిత భావజాలం, మనుషులను ఉన్మాదులుగా మారుస్తున్నదని అన్నారు.తిండి మీద, కట్టు బట్ట మీద, విశ్వాసాల మీద, స్వేచ్ఛ హక్కుల మీద, భావ ప్రకటనల మీద ఆంక్షలు నిషేధాజ్ఞలు విధించే పాసిస్ట్ పాలనను అంతమొందించాలని అన్నారు.కామ్రేడ్ రవన్న వర్ధంతి శుభ సందర్భంగా ఫాసిస్ట్ విధానాల తులనాడే ఉపన్యాసాలు ఉంటాయని మేధావులు,ప్రజలు అందరూహాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథానాయకులు, Mసత్యక్క, B.అశోక్, V.బాలయ్య, S.లక్ష్మి, S.సురేష్, కమ్మర్పల్లి సబ్ డివిజన్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.




## షర్మిలను కలిసిన చొప్పదండి నేతలు

**పార్టీకి నేతలు చేస్తున్న కృషిని అభినందించిన షర్మిల**



బోయినిపల్లి, మార్చి 6(యదార్థవాది) : వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలారెడ్డి ని సోమవారం హైదరాబాద్ లోని లోటస్ పౌండ్ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ చొప్పదండి ఇన్చార్జ్ తడగొండ సత్యరాజ్ వర్మ,జగిత్యాల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గాదె స్రవంతి-శ్రీనివాస్‌లు మర్యాదపూర్వకంగా కలిసి,చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పార్టీ కార్యకలాపాలు, పలు అంతర్గత సమస్యల గురించి సమగ్రంగా వివరించి, చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా అధినేత్రి షర్మిల మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో మీరు పార్టీ కొరకు చేస్తున్న కృషి,సేవలు హర్షణీయమని,మీ సేవా కార్యకలాపాలను ఎప్పటి కప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుంటున్నానని ఇదే స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి నేతలందరూ సమిష్టిగా కృషి చేయాలని షర్మిల రెడ్డి పిలుపునిచ్చారు. వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలను కలిసిన వారిలో చొప్పదండి మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రాజేందర్‌రెడ్డి,రామడుగు మండల అధ్యక్షులు దాసరి రవిశాస్త్రి,పార్టీ నాయకులు నేరెళ్ల స్వామి,కళ్లెం ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ పటేల్,తదితరులు ఉన్నారు.

## వెలగని హైమాస్ లైటు

**రాత్రివేళలో ప్రయాణికులకు తప్పని తిప్పలు**



గంభీరావుపేట, మార్చి 6 (యదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండలం పెద్దమ్మ స్టేజివద్ద హైమాస్ లైటు లేక ప్రయాణకులకు రాత్రివేళలో ఇబ్బందులు తప్పడం లేదు, దట్టమైన అడవి ఉండడంతో రాత్రి వేళలో ప్రయాణికులు భయపడుతున్నారు.నిత్యం ప్రయాణికులు కరీంనగర్ సిరిసిల్ల కామారెడ్డికీ నిత్యం వందలాదిమంది మండల కేంద్రం నుండి రాకపోకలు చేస్తుంటారు. జిల్లాల సరిహద్దు కావడంతో దట్టమైన అడవి ఉండడంతో ప్రయాణికులు రాత్రి వేళల్లో అక్కడి నుండి రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి హైమాస్ లైట్ ఏర్పాటు చేయగలరని ప్రయాణికులు కోరుతున్నారు.

## క్రమశిక్షణతోనే విజయాలు సాధ్యం



తాండూరు, మార్చి 6 (యదార్థవాది): విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి, ఉపాధ్యాయులు సూచించిన ప్రకారం ప్రణాళిక ఏర్పరచుకుని, ప్రణాళిక ప్రకారం చదువుకుంటే ఉన్నత లక్ష్యాలను సునాయాసంగా చేరుకోవచ్చని ఎస్ హెచ్ ఓ శంకర్ తెలిపారు. తాండూరు పట్టణ సమీపంలోనితాండూరు కొడంగల్ అల్పసంఖ్యాకుల గురుకుల బాలుర కళాశాలలో ప్రిన్సిపల్ఇఫ్రత్ జహన్ ఆధ్వర్యంలో ఎస్ హెచ్ ఓ శంకర్ పోలీస్‌బృందంతోకలిసి విద్యార్థులకు అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక పరీక్షల సమయం ఆసన్నమైంది కావునవిద్యార్థులు శ్రద్ధతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకుసూచించారు. ఆటల పోటీలలో ప్రావీణ్యం సాధించాలని కోరారు. ఆటలలో ప్రావీణ్యం సాధిస్తే ఆరోగ్యంతో పాటు భవిష్యత్తులో ఆటల కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు లభించడానికి అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ సందీప్, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం

**సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్**



బోయినిపల్లి, మార్చి 6(యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని తలగొండ గ్రామంలో సోమవారం రైతుల విద్యుత్ సమస్యల పరిష్కార దిశగా నూతన ట్రాన్స్ఫార్మర్ ను రైతుల సమక్షంలో స్థానిక ఏఈ రాకేష్ రెడ్డి తో కలిసి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజల విద్యుత్ సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా రైతుల, ప్రజల సహకారంతో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ రాకేష్ రెడ్డి తో పాటు తడగొండ గ్రామ సర్పంచ్ చిందం రమేష్, స్థానిక ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్,లైన్ మెన్,30 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఎదుట మహిళ ధర్నా



దమ్మపేట, మార్చ్ 6 (యదార్థవాది) : అత్తింటి వేధింపులు తాళలేక ఓ మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై పెట్రోల్ బాటిల్ తో బైఠాయించి ధర్నా చేసిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మపేట మండల కేంద్రానికి చెందిన షేక్ నూర్జహాన్ తన అత్తింటి వారు వేధింపులకు గురి చేస్తున్నారని భర్త, అత్తరింటి వారు రోజు తనను వేధిస్తూ,చిత్ర హింసలకు గురిచేస్తున్నారు అంటూ పలుసార్లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి కౌన్సిలింగ్ ఇప్పిచ్చిన వారి ప్రవర్తన ఎటువంటి మార్పు లేకపోవడంతో తీవ్ర ఆవేదనకు లోనైన మహిళ, ఆమె అన్నయ్య వారి కుటుంబ సభ్యులతో పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ బాటిల్ తో బైఠాయించి ధర్నా నిర్వహించారు. తన చెల్లికి న్యాయం జరగకపోతే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని బాధిత మహిళ అన్నయ్యవారి కుటుంబసభ్యులు రోడ్డుపై భీష్మించుకొని కూర్చోవడంతో అక్కడ ఒక్క సారిగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు సిబ్బంది బాధిత కుటుంబ సభ్యులకు ఎంత నచ్చ చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు ధర్నా విరమించకపోవడంతో, అక్కడకు చేరుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్ బాధిత మహిళ భర్త నాగుల్ మీరా పై ఫిర్యాదు చేస్తే వెంటనే తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహిళా దినోత్సవ వేడుకల్లో సతీసమేతంగా పాల్గొన్న మంత్రి వేముల

- మహిళ కేంద్రంగా కేసిఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- మహిళా సాధికారత కోసం కేసిఆర్ అంతలా ప్రపంచంలోనే మరెవరు ఆలోచన చేయలేరు
- బిడ్డ కడుపులో ఉన్నప్పుడు కేసిఆర్ కిట్ తో మొదలు వృద్యాప్యంలో ఆసరా వరకు ఎన్నో మానవీయ కోణ కార్యక్రమాలు
- ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే నేరుగా 900 కోట్ల లబ్ది
- ఎక్కడ స్త్రీలు గౌరవించబడుతారో ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని సీఎం కేసిఆర్ ప్రగాఢంగా విశ్వసిస్తారు
- అన్ని రంగాల్లో మహిళకు పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసిఆర్ సర్కార్
- మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



వేల్పూర్, మార్చి 6 (యదార్థవాది): మహిళ కేంద్రంగానే రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వేల్పూర్ మండల కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ ఫంక్షన్ హాల్‌లో బాల్కొండ నియోజకవర్గఅంగన్వాడి టీచర్లు,అంగన్ వాడి సూపర్ వైజర్లు,,ఆశా వర్కర్లతో మంత్రి సతీమణి నీరజా రెడ్డితో కలిసి మహిళ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. వారి సేవలు, పని తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి సొంత తన ఖర్చులతో సుమారు 1000 మందికి చీరలు పంపిణీ చేశారు. అనంతరం సతీసమేతంగా వారితో కలిసి సహపంక్తి భోజనంచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూమహిళా సాధికారత కోసం సీఎం కేసిఆర్ అంతలా ప్రపంచంలోనే మరెవరు ఆలోచన చేయలేరని మంత్రి వేముల స్పష్టం చేశారు. బిడ్డ కడుపులో ఉన్నప్పుడు కేసిఆర్ కిట్ తో మొదలు వృద్యాప్యంలో ఆసరా పెన్షన్ వరకు ఎన్నో మానవీయ కోణ కార్యక్రమాలు నేడు కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్నాయని అన్నారు. ఒక్క బాల్కొండ నియోజక వర్గంలోనే ప్రతినెలా 28వేల మంది బీడీ కార్మికులకు 5కోట్ల 65 లక్షలు, 2016మంది ఒంటరి మహిళలకు 4లక్షల 65వేలు, 12వేల765మంది వితంతువులకు 2కోట్ల 57లక్షలు,4242 వృద్ధాప్య పెన్షన్లకు 85 లక్షలు,10వేల మందికి షాదిముబారక్,కళ్యాణ లక్ష్మి కింద 100 కోట్లు,కేసిఆర్ కిట్ కింద 12 వేల చొప్పున ఇప్పటి వరకు నేరుగా బాల్కొండ నియోజకవర్గ మహిళకు 900 కోట్ల లబ్ది జరిగిందని మంత్రి వెల్లడించారు. ఇవే కాకుండా 19 నూతన అంగన్వాడి బిల్డింగ్స్,3కోట్లతో 52 మహిళ భవనాలు నిర్మించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో అంగన్వాడి జీతాలు 4500 ఉంటే దాన్ని 10వేల 500 చేసుకొని మళ్ళీ 13,650 చేశారని గుర్తు చేశారు. ANMల జీతాలు 4వేలు ఉంటే 27వేలు చేశారని, ఆశావర్కర్లకు 1500 ఉంటే 9,750 చేశారని, హెంగార్డులకు 12వేలు ఉంటే 30వేలు,V.O.Aలకు 2000 ఉంటే 5,900, అంగన్వాడి హెల్పర్స్ కు 4500 ఉంటే 7వేల 500 చేశారని తెలిపారు. 2014 నుండి మహిళ సంఘాల 6వేల గ్రూపులకు సుమారు వెయ్యి కోట్లు,ఈ ఒక్క సంవత్సరంలోనే 281 కోట్లు రుణాలు ఇచ్చామని తెలిపారు. ఒక్క గ్రూప్ కి రుణపరిమితి 5లక్షల నుండి 20 లక్షలు చేశామని చెప్పారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడుతారో ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని సీఎం కేసిఆర్ ప్రగాఢంగా విశ్వసిస్తారు అన్నారు. "యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" ఎక్కడైతే స్త్రీలు పూజించబడతారో,గౌరవించబడతారో అక్కడ దేవతలు నడియాడుతారు అని తెలిపారు. మహిళలు అనుకుంటే సాధ్యం కానిది ఏది లేదని వారికి కావాల్సింది ప్రోత్సాహం అన్నారు. అందుకే అన్ని రంగాల్లో మహిళలకు కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని మంత్రి వేముల పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి వేముల నీరజా రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ మహిళా ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.